విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 29, మే 2026


## సమాజాభివృద్ధిలో మేధావుల తోడ్పాటు అవసరం


8లో



రెండో రోజు మహానాడు హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి కీలారి రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మీడియా కోఆర్డినేటర్ బివి. వెంకట రాముడు తదితర నాయకులు (విశాఖపట్నం- ప్రభాతవార్త)

## చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్: స్పీకర్ అయ్యన్నపాత్రుడు


8లో

## చింతకాయల విజయ్‌కు రాజ్యసభ సీటే సరైన గౌరవం..!

### ఉత్తరాంధ్ర టీడీపీకి యువశక్తి..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గత కొన్నేళ్లుగా పార్టీ బలోపేతానికి నిశ్శబ్దంగా కానీ అత్యంత చురుకుగా పనిచేస్తున్న యువ నాయ కుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, యువతను టీడీపీ వైపు ఆకర్షిం చడంలో విజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పార్టీ బలపడేందుకు ఆయన చేసిన కృషి విశేషమని నాయకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియా, గ్రౌండ్ లెవల్ కార్యకలాపాలు, పార్టీ శిక్షణా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందన-ప్రతి విషయంలోనూ విజయ్ యాక్టివ్‌గా ఉండటం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.

**అయ్యన్న వారసత్వమే కాదు.. తనకంటూ సొంత ఇమేజ్ కూడా..**

చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజకీయ వారసత్వాన్ని 8వ పేజీలో

**పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న యువ నేత -అయ్యన్న వారసత్వానికి తగ్గట్టే విజయ్ దూకుడు -మినీ మహానాడులో రాజ్యసభ డిమాండ్‌తో రాజకీయంగా హాట్ టాపిక్ -బీసీ యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న టీడీపీ శ్రేణులు**



## మహిళా సాధికారతకు ఎన్టీఆర్ ఆశయాలే మార్గదర్శకం : విశాఖ ఎంపీ శ్రీభరత్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మహిళా సాధికారత, సామాజిక న్యాయం, ప్రజాకేంద్ర పాలన అనే స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలతోనే తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా కొనసాగుతోందని విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం విశాఖ బీచ్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడులో శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీభరత్, ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ 44 ఏళ్ల తర్వాత కూడా జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణమన్నారు. ఎన్డీఏలో బీజేపీకి అతిపెద్ద భాగస్వామ్య పార్టీగా టీడీపీ 8వ పేజీలో

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు..

### మత సామరస్యాన్ని చాటిన వేడుకలు


8లో

## మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం-ప్రభాతవార్త

29వ వార్డు టీడీపీ అధ్యక్షులు ఉరుకుటి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు చి.వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ పేజీలో

## మహానాడు విజయంతో.. టీడీపీ శక్తి మరోసారి నిరూపితం : విశాఖ ఎంపీ శ్రీభరత్

(ప్రభాతవార్త-గాజువాక)

తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించడం పార్టీ బలం, కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. గురువారం మహానాడు కార్యక్రమం అనంతరం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, క్లస్టర్ వైస్ హైబ్రిడ్ ఫార్మాట్‌పై మొదట్లో సందేహాలు వ్యక్తమైనప్పటికీ కార్యకర్తల విశేష స్పందనతో అది సక్సెస్ అయిందని తెలిపారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోనే సుమారు 25 వేల మంది కార్యకర్తలు క్లస్టర్లలో పాల్గొనగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది మహానాడులో పాల్గొనడం విశేషమన్నారు. ప్రత్యక్ష ప్రసారాల ద్వారా కూడా లక్షలాది మంది వీక్షించారని చెప్పారు. మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాలపై స్పందిస్తూ, నారా లోకేష్ ప్రతిపాదించిన 33 శాతం మహిళా రాజకీయ రిజర్వేషన్ అంశం మహిళా సాధికారతపై తెలుగుదేశం పార్టీ కట్టుబాటుకు నిదర్శనమని అన్నారు. 2029 ఎన్నికల నాటికి మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ అమలు చేస్తామని పార్టీ ప్రకటించిందని తెలిపారు. దీనికి సీఎం నారా చంద్రబాబు నాయుడు పూర్తి మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైఎస్సార్సీపీ అసత్య ప్రచారాలకు 8వ పేజీలో



## భోగాపురం ఎయిర్పోర్ట్ రహదారుల అనుసంధానం పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ అభిషిక్ కిషోర్



## వేకువజామున ఉరుములు, మెరుపులతో.. ఈదురుగాలుల బీభత్సవం


8లో

### కూలిన వృక్షాలు రోడ్లపై పలుచోట్ల విరిగిన చెట్లు కొమ్మలు

విశాఖపట్నం, మే 28 ప్రభాతవార్త

ఎండ వేడి ఉక్కపోతతో విలవిలాడుతున్న నగరవాసులకు వరుస వర్షాలతో ఉపశమనం కలిగింది. కొంతమేర వాతావరణం చల్లబడిన గురువారం వేకువజామున ఉరుములు, మెరుపులు, గాలి తో కూడిన వర్షం వలన కొన్ని చెట్లు కొమ్మలు విరిగి రోడ్డున పడ్డాయి. ఉదయాన్నే వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు కొంతమేర ఆటంకం కలిగింది. ఉరుములు మెరుపుల తో గాలి కారణంగా కొన్ని ప్రాంతాల్లో చెట్టుకొమ్మలు విరిగి రోడ్డుపై ఆపి ఉన్న వాహనాలపై కూడా పడిపోయాయి. దీంతో ఆ వాహనాలు స్వల్పంగా మరమ్మతులకు గురయ్యాయి. చెట్లు కూలడంతో పాటు కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలిగాయి.

## ఘనంగా రెండో రోజు మహానాడు

విశాఖపట్నం-ప్రభాతవార

మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనందపురం, జీవీఎంసీ 4వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకులకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. ఎంతమంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఆనందపురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు. మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. పద్మనాభం వేదిక వద్ద మాజీ మంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల 8వ పేజీలో



## ఆర్గానిక్ మ్యాంగో మేళా ప్రారంభం

**ప్రారంభించిన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ -రకరకాల వెరైటీలతో ఆకట్టుకుంటున్న మేళ**


8లో

# చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నర్సీపట్నం – ప్రభాతవార్త

నందమూరి తారకరామారావు జయంతి, మహానాడు సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం, చీడిగుమ్మల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు, యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయనొక వ్యక్తి కాదని ఒక శక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్లు, పెంకుటిళ్లు మంజూరు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పద్మావతి యూనివర్సిటీ స్థాపనతో పాటు.. పాలనను చేరువ చేసేందుకు మండల వ్యవస్థ ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనదేనన్నారు. అద్భుత నటనతో పాటు, సినిమాల ద్వారా సామాజిక మార్పుకు కృషి చేసిన మహానుభావుడి ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. ఇదే వేదికపై నియోజకవర్గ, గ్రామ అభివృద్ధి పనులను స్పీకర్ వివరించారు. గత రెండేళ్లలో గొలుగొండ మండలానికి 353 పనుల కోసం రూ.44.20 కోట్లు మంజూరు చేశామన్నారు. చీడిగుమ్మల గ్రామంలో 1983లో కరెంటు ఏర్పాటు నుండి.. హౌసింగ్, మంచినీటి ట్యాంక్, రోడ్లు, శ్మశాన వాటిక, జెడ్పీ పాఠశాల తదితర సదుపాయాలు కల్పించామన్నారు. వీటితో పాటు రూ.1.93 కోట్లతో పీహెచ్‌సీ భవనం, ముస్లిం కమ్యూనిటీ హాల్ (మసీదు) కోసం రూ.20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అలాగే గత రెండు సంవత్సరాలలో గ్రామంలో రూ.1.50 కోట్ల వ్యయంతో 22 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాయల విజయ్‌కు..

7వ పేజీ తరువాయి ..

ముందుకు తీసుకెళ్తూనే, తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకోవడంలో విజయ్ సక్సెస్ అయ్యారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ టికెట్ రాకపోయినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అంటున్నారు. ఇటీవల స్థానికంగా నిర్వహించిన టీడీపీ మినీ మహానాడులో విజయ్‌కు రాజ్యసభ సీటు ఇవ్వాలంటూ వచ్చిన తీర్మానం కూడా ఆయనపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టం చేస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతుడైన యువ నేతకు అవకాశం ఇస్తే పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న దృక్పథంతో చూస్తే, విజయ్‌కు రాజ్యసభ అవకాశం కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ సందేశాన్ని ఇవ్వగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆర్గానిక్ మ్యాంగో మేళా ప్రారంభం

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

రకరకాల వెరైటీలు, విభిన్న రుచులతో విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకుంటున్న ఆర్గానిక్ మ్యాంగో మేళ గురువారం సాయంత్రం ప్రారంభమైంది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం నేతృత్వంలో లాసెన్సుబే కాలనీ కామత్ హోటల్ పక్కన ఉన్న బిజెపి కార్యాలయం ఆవరణలో ఈ మేళాను రాష్ట్ర 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ప్రారంభించారు. 20 స్టాళ్లతో ప్రారంభమైన ఈ మేళా విశాఖ వాసుల మామిడి దాహార్తిని తీర్చనుందని ఈ సందర్భంగా లంకా దినకర్ అన్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో ఎరువులు, రసాయనాలు, క్రిమిసంహారక మందులు లేకుండా ప్రకృతి పరంగా పండించిన మామిడి అందుబాటులోకి రావడం విశాఖ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. ఈ మామిడిని పండించడానికి కూడా ఎటువంటి కెమికల్స్ వాడకపోవడం నిజంగా మంచి పరిణామం అని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదం చేస్తుందని అన్నారు.

### ఎన్నో రకాలు...

గురువారం ప్రారంభమైన ఈ మేళ శుక్ర శని ఆదివారాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని గో ఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ చెప్పారు. ఈ మేళాలో బంగినపల్లి, సువర్ణరేఖ, రసాలు, ఇమామ్ పసంద్, అమృతం, స్వాగతం, చిలుకలు మామిడి, పంచదార కలిసా, మల్లిక, కొబ్బరి మామిడి, దసేరి, పలుకులు, జహంగీర్, ఆల్ఫా న్సో, మియాజాకి, పలు నాటు వెరైటీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ పూర్తిగా సేంద్రయంగా పండించినవేనని స్పష్టం చేశారు. బిజెపి నగర అధ్యక్షుడు పరుశురామరాజు మాట్లాడుతూ, సేంద్రియ మామిడి పళ్ళమేళా కు బిజెపి కార్యాలయం వేదిక కావడం హర్షనీయమని అన్నారు. విశాఖ నగర ప్రజల ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయల సంఘం కార్యదర్శి సవ్వాకుల అశోక్, వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర నాయకుడు పీఎల్ఎన్ రాజు, మామిడి పంట నిపుణుడు అప్పాజీ, పలు మామిడి రకాల అభివృద్ధి చేసిన రైతు శాస్త్రవేత్త కొంగర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి..

7వ పేజీ తరువాయి ..

మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రెండో రోజు మహానాడు

7వ పేజీ తరువాయి ..

నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తినిపించారు. పద్మనాభం మండలంలో కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ, గోపీ రాజు, మజ్జి నందీష్, కురుమిన లీలావతి, గెద్ద ప్రసాద్, భీమిలిలో చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, ఆనందపురంలో తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు, కోరాడ వైకుంఠం, మహంతి శివాజీ, 4వ వార్డులో పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ఎన్టీఆర్ ఆశయాలే మార్గదర్శకం

7వ పేజీ తరువాయి ..

కొనసాగడం పార్టీ బలాన్ని చాటుతోందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని గుర్తుచేసిన ఆయన, మహిళా సాధికారత కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారన్నారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాలకు అందించిన ప్రోత్సాహం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో టీడీపీ ప్రభుత్వాల పాత్ర విశేషమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ విషయంలో టీడీపీ ఎప్పటికప్పుడు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వచ్చినా రాకపోయినా పార్టీలో 33 శాతం అవకాశాలు మహిళలకే కల్పిస్తామని స్పష్టం చేశారు. శాసనసభ, పార్లమెంట్ స్థాయిల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలన్నది పార్టీ సంకల్పమన్నారు. మహిళా సాధికారతపై నారా లోకేష్ ప్రతిపాదించిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని శ్రీభరత్ వెల్లడించారు. ఎన్టీఆర్ ప్రారంభించిన సిద్ధాంతాలను చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

## ఘనంగా హైబ్రిడ్ మహానాడు ముగింపు

అగనంపూడి ప్రభాత వార్త

గాజువాక నియోజవర్గం క్లస్టర్ వన్ 85,79, వార్డుల యొక్క హైబ్రిడ్ మహానాడు నేహా హోటల్ లో రెండో రోజు ఘనంగా నిర్వహించారు. వార్డ్ అధ్యక్షుడు కర్రి దసరా, వార్డు కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అగనంపూడి మెయిన్ రోడ్డు, పెదమడక, పైలాన్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరణం సత్య రావు, జిల్లా టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు, జిల్లా అధికారి ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అప్పలరాజు, గల్లా రుద్ర కుమారు, 79 వ వార్డు వార్డు అధ్యక్షులు జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు, అండబోయన మంగరాజు, కడవల రమణ, కోర్రాయి జగదీష్, పూడి యుగంధ ర్, చిత్ర కనకరాజు, దేగల నర్సింగ్, చందు రమేష్, పలక అచ్చుత్, గొల్లవిల్లి నాగరాజు కమాండ్, గల రాజు, గజ్జల నూకరాజు, సింగిడి సింహాచలం, ఆర్మీ మహేష్, ఇ ల్లపు అప్పారావు, కడవల రాజు,గొల్లవిల్లి వెంకటరావు , డొక్క రమేష్, మామిడి అప్పారావు, కరణం అప్పారావు, 79 మహిళా అధ్యక్షురాలు హని త, మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, నియోజవర్గం అధ్యక్షురాలు గొల్లవిల్ల గంగాభవాని, ఉపఅధ్యక్షురాలు సత్యవతి, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగనంపూడి పునరావాస కాలనీలో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ జయంతి

### పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



అగనంపూడి –ప్రభాతవార్త

85 వార్డు అగ నంపూడి పునరావాస పెద మడక మినీ జగదాంబ సెంటర్లో విశాఖపట్నం టిడిపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి అధినేత పద్మశ్రీ డాక్టర్ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి నాయకులు ఇల్లపు ప్రసాద్, కర్రి దశాంధ్ర, బలిరెడ్డి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బర్తే కేకు కటింగ్ చేయడం జరిగింది. అనంతరం వారు ప్రసంగిస్తూ బడుగు బలహీన పేద వర్గాల గుండె చప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ నుండి ఎన్టీఆర్ స్థాపించారు. ఆయన ముఖ్యమంత్రిగా అయిన తర్వాత సమాఖ్య ఆంధ్రను అభివృద్ధి పరిచే ప్రపంచ దేశాల్లో తెలుగువారిని గుర్తింపు తీసుకురావడం ఘనత ఆయనకి చెందింది నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా కేంద్రంలో వీపీ సింగ్ ప్రధానమంత్రిగా చేసి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కృషి చేశారు మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆదర్శంగా ఎన్నో పౌరాణిక పాత్రలు ప్రదర్శించడం జరిగినది. అటువంటి మహాత్ముడికి భారతరత్న అవార్డు ఇవ్వాలి అని అన్నారు. అనంతరం 85 వార్డు పారిశుద్ధ్య కార్మికులకు విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా బట్టలు పంపిణీ చేయడం జరిగినది. ఎన్టీఆర్ అభిమాని బేత హనుమంతరావు సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు దానబాల పైడికొండ,కొర్రాయి నాగార్జునరావు,విందుల రాజు డొక్కా రమేష్,ఆలమండ శ్రీను సరందాసు చెల్లయ్య, పలక రాము,పూడి సత్యారావు గంతకూరు అప్పారావు వద్దాది శ్రీను, బండారు చందు రమేష్ మొల్లి, కోటి త్రినాథ్,ఎం పైడ్రాజు మేడిశెట్టి పద్మ, శిరీష మరియు నాయకులు టిడిపి కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యలంతా ఒక్కటై ఎదగాలి

### వైభవంగా వీబీజీ వార్షికోత్సవం -ముఖ్య అతిథిగా ఫౌండర్ రాజు -నెట్ వర్క్ ఈజ్ నెట్ వర్క్ అంటూ నినాదాలు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ఆర్యవైశ్యులంతా ఒక్కటై సంఘటితంగా ఎదగాలని వైశ్యాస్ బిజినెస్ గ్రూప్ (వీబీజీ) వ్యవస్థాపక అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. సంఘాన్ని ఏర్పాటు చేసి ఏడాదవుతున్న సందర్భంగా విశాఖలో సంబరాలు జరిపారు. మధురవాడలోని వీ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం రాత్రి జరిగిన ఈ వేడుకలకు హైదరాబాద్ నుంచి ఆ సంఘం వ్యవస్థాపకులు రాజు విచ్చేసి వివిధ విభాగాల్ని ఏర్పాటు చేశారు. కొత్త కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆర్యవైశ్యులంతా తమ కుటుంబాలతో సహా హాజరు కావడంతో అక్కడంతా పండగ వాతావరణం తలపించింది. మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఆశాంతం 'నెట్ వర్క్ ఈజ్ నెట్ వర్క్' అంటూ సంఘం సభ్యులు నినాదాలు చేశారు. ఆర్యవైశ్యులంతా సంఘటితశీగా ఉంటూ ఒకరి కష్ట సుఖాల్లో మరొకరు తోడుగా ఉండాలన్నదే ఈ వీబీజీ సంఘం ముఖ్య ఉద్దేశ్యమని సంఘం వ్యవస్థాపకులు రాజు స్పష్టం చేశారు. అందరూ కలిసి విందారగించారు.

## భోగాపురం ఎయిర్పోర్ట్ రహదారుల అనుసంధానం పనులు వేగవంతం చేయాలి

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్పోర్ట్ జూలై మొదటి వారంలో ప్రారంభం జరగనున్నందున సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి జూన్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్లు, వి.ఎం.ఆర్.డి.ఏ. ల్యాండ్ పూలింగ్, లేఔట్స్ అంశాలపై వీఎమ్ఆర్డిఏ, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, భోగాపురం ఎయిర్పోర్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ అనుసంధానం రోడ్ల పురోగతిని నిశితంగా సమీక్షించారు.ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం నుండి భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానం చేసే ఏడు రోడ్లతోపాటు ఇతర రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని కలెక్టర్ కోరారు. అధికారులు సమన్వయంతో మిషన్ మోడ్ తో పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్ల నిర్మాణం, సైన్ బోర్డులు ,విద్యుత్ దీపాలు, బస్సు టెర్మినల్, చార్జింగ్ పాయింట్లు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాపిడో, ఊబర్, ఓలా సర్వీసుల ఏర్పాటుకు ఆ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాల న్నారు. ఇకపై ప్రతివారం సమీక్ష చేస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని లేదా ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని కోరారు. వివిఎంఆర్డిఏ ద్వారా చేపడుతున్న ల్యాండ్ పూలింగ్ సమగ్రంగా చేపట్టాలని, లేఅవుట్ల అభివృద్ధి వేగవంతం చేయాలని, ఆర్డీవో భూమి అప్పగించాలని, విఎమ్ఆర్డిఏ అధికారులు లేఔట్లకు నంబర్లు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వీఎమ్ఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వర్చువల్‌గా, భీమిలి ఆర్డిఓ సంగీత్ మాధుర్, వీఎం ఆర్డిఎ ఎస్ఈ వినయ్, జీవీఎంసీ సీఈ సత్యనారాయణ రాజు, ఆర్డీసి ఆర్ఎం అప్పల నాయుడు, ఎస్ఈ ఏపిఈపీడిసిఎల్ శ్యాంబాబు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

## విమ్స్‌లో ఆకట్టుకుంటున్న బుద్ధుడి విగ్రహం

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



విమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో బుద్ధుడి విగ్రహంతో పాటు చుట్టూ ఆరు ఏనుగులు ఉన్న అద్భుతమైన శిల్పకళాకాండాన్ని విమ్స్ డైరెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆవిష్కరించారు. దీంతో ఆ ప్రాంగణం పచ్చదనంతో పాటు నూతన అందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. నగరంలో ఆంధ్ర యూనివర్సిటీలో ఫైన్ ఆర్ట్స్ లో పీజీ చేసి అనేక కళాఖండాలు రూపొందించిన ఏకైక మహిళ శిల్పి చౌదరి సంధ్యా పట్నాయక్ రూపకల్పన చేసిన ఈ నమూనా చూసి అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెలరోజుల క్రితమే ఈ కళాఖండాలు సిద్ధంగా ఉన్న ఈ ప్రాంగణం చుట్టూ పచ్చదనాన్ని విస్తరింప చేయడానికి డాక్టర్ రాంబాబు ప్రారంభోత్సవాన్ని పొడిగించారు. తూర్పుగోదావరి జిల్లాలో కడియం నుంచి పచ్చదనాన్ని విస్తరించడానికి అవసరమయ్యే గడ్డి వనరులను విశాఖకు తెప్పించి ఈ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బు ఖర్చు కాకుండా ఆయన కార్పొరేట్ సంస్థల నుంచి సిఎస్ఆర్ నిధులు సేకరించి ఈ గొప్ప కళాకాండాన్ని విమ్స్ ఆసుపత్రికి ఆభరణంగా అందించారు. ఈ కళాఖండాన్ని రూపకల్పన చేయడానికి రూ ఆరు లక్షల ఖర్చయింది. బుద్ధుని విగ్రహావిష్కరణ అనంతరం డాక్టర్ రాంబాబును ఆసుపత్రి వైద్యుల సిబ్బంది అభినందించి సత్కరించారు.

## ఎస్ఎస్ఎన్ నగర్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం బయటపడింది. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బి.ఆర్.టి.ఎస్ రహదారిలో శ్రీకృష్ణాపురం సమీపం ఉన్న ఎస్ ఎస్ ఎన్ నగర్ వద్ద బుధవారం ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో అక్కడకు వెళ్లి వారు పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఆయన హిందీ మాట్లాడేవాడని బీహార్ కు చెందిన వాడని స్థానికులు పోలీసులకు తెలియజేశారు. ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి మార్చురీలో భద్రపరిచామని ఎస్సై తెలిపారు. బంధువులు గాని, స్నేహితులు గాని, కుటుంబ సభ్యులు గానీ ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావును సంప్రదించాలని ఎస్సై కోరారు.

## ఆర్టీసీ ఎన్ఎంయు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జె.ఎం.నాయుడు

(ప్రభుతవార్త –విశాఖపట్నం)



రాష్ట్ర రవాణా సంస్థ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జెఎం నాయుడును నియామకం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు నియామక పత్రాన్ని విడుదల చేశారు. సంస్థలో నాయుడుకు ఉన్న మంచి గుర్తింపు, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధుల నిర్వహణ, కార్మికుల సంక్షేమ సంఘంతో సుదీర్ఘ అనుభవం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా జెఎం నాయుడ్ని అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## సమాజాభివృద్ధిలో మేధావుల తోడ్పాటు అవసరం

### సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్ -కొత్త రైల్వే జోన్ ద్వారా ప్రత్యేక రైళ్లను విశాఖ నుంచి నడపాలి : ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

విశాఖపట్నం –ప్రభాతవార్త

సమాజ అభివృద్ధిలో మేధావులు అందించే తోడ్పాటు అవసరమని సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్ అన్నారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ పి శోభన్ ప్రకాష్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో సభ్యులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అందిస్తున్న వివరాలను తెలియజేశారు. కొత్త రైల్వే జోన్ ఏర్పాటు నేపథ్యంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. వందే భారత్ స్లీపర్ కోచ్ ను ప్ర ప్రథమంగా విశాఖ నుంచి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి తిరుపతి రాత్రి జర్నీ చేసే విధంగా ట్రైన్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విశాఖపట్నం నుంచి అరకు వ్యాలీకి పూర్తి స్థాయి విస్తాడోమ్ సౌకర్యాలతో రైలును నడపాలని కోరారు.త్వరలోనే ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బి ఎస్ కే రాజ్ కుమార్ ను ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు గ్రంధి సురేష్, వై గీత, పవన్ కార్తీక్, త్రినాధ రావు పాల్గొన్నారు.

## మహానాడు విజయంతో.. టీడీపీ శక్తి మరోసారి నిరూపితం

7వ పేజీ తరువాయి ..

దిగుతోందని విమర్శించారు. ఎన్డీఏ మిత్రపక్షాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ మిత్రపక్షాలతో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని కొత్త నక్కవానిపాలెం, శ్రీహరిపురం, గాజువాక నియోజకవర్గంలోని కూర్మానపాలెం, వడ్లపూడి ప్రాంతాల్లో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాల్లో శ్రీభరత్ పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు..

విశాఖపట్నం, మే 28 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా నిలిచే (ఈద్–ఉల్–అజ్హా ) బక్రీద్ పండుగను ముస్లింలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మసీదులు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, స్థానిక యంత్రాంగాలు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. ముస్లింలు ఒకటినొకరు ఆ లింగం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మసీదులను శోభాయమానంగా అలంకరించారు. విద్యుత్ దీపాలతో మసీదులు కళకళలాడాయి. స్నేహితులకు పండ్లు మిఠాయిలు పంచి పెట్టుకున్నారు.

## రేపు విశాఖ రమాదేవి స్కూల్‌లో జాబ్ మేళా

### 14కంపెనీల ఆధ్వర్యంలో 700 ఉద్యోగాల భర్తీ

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ నెల 29శుక్రవారం ఉదయం 9గంటలకు విశాఖలోని డాబాగార్డెన్స్‌లో ఉన్న రమాదేవి బానోజిరావు ప్రాథమిక పాఠశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు విశాఖ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మొత్తం 14 ప్రముఖ కంపెనీలు 700ఖాళీల భర్తీకి ప్రయత్నిస్తున్నాయన్నారు. పదో తరగతి నుంచి పీజీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళాకు హాజరు కావచ్చున్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, డిప్లమో, అభ్యర్థులకు ఏడాదికి రూ.1.8లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీలుఎ అందుకునే అవకాశముందన్నారు. విశాఖ, అచ్యుతాపురం, శ్రీసిటీ, చెన్నై, విజయనగరం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో అభ్యర్థులు ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. తమ వెబ్‌సైట్‌లో పేర్లు దరఖాస్తు చేసుకుని, సంబంధిత అడ్మిట్ కార్డును మేళాకు తీసుకు రావాలని చాముండేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మేళా రోజే స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉంటుందని, మరిన్ని వివరాలకు 99487 68778, 9966965502, 87901 17279, 87126 55686 తదితర ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చన్నారు. విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు ఆధార్, ఫొటోలు, రెజ్యూమ్‌తో సహా అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.

## ఆరో వార్డులో ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన టీడీపీ నాయకులు

పిఎం పాలెం, మే 28, ప్రభాతవార్త



నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పట్టణంలోని ఆరో వార్డు క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ సహా ఇతర నాయకులు పాల్గొని ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### 5వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్ మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో డిజిటల్ వేదికగా ఘనంగా నిర్వహణ

పిఎం పాలెం, మే 28, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు మహానాడు కార్యక్రమం లో భాగంగా 5వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు పరిధిలోని పరదేశిపాలెం, వైఎస్సార్ కాలనీలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మొల్లి హేమలత ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ దేశ చరిత్రలోనే సంచలనాత్మక నిర్ణయం తీసుకున్న దూరదృష్టి గల నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. మహిళల గౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించే విధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. తెలంగాణ లాంటి ప్రాంతంలో సంవత్సరాల తరబడి కొనసాగిన పటేల్–పట్వారీ వ్యవస్థను రద్దు చేసి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్ అని కొనియాడారు. 5వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్థానిక సాయి సూర్య ఫంక్షన్ హాల్లో డిజిటల్ వేదికగా జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను నాయకులు అభినందించి, కార్యకర్తలు అందరికీ పసందైన విందు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాండ్రాసి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,ఈగల రవి,నమ్మి శ్రీను తదితరులు భారీ సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ జయంతిని పండుగ వాతావరణంలో నిర్వహించారు.


LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ కొండలరావు కోటపల్లి & శ్రీమతి కోటపల్లి పుష్పలత (సహ-ఋణగ్రహీత)

లోన్ ఖాతా నెం.: 7003150002828 ఏరియా ఆఫీస్: విశాఖపట్నం

ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వేపగుంట, సర్వే నెం.13/1, ఎల్.ఆర్.సి. ఫీల్డ్ స్కెచ్ ప్రకారం సర్వే నెం.13/పార్ట్, పట్టా నెం.74, ప్లాట్ నెం.22 లోని 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా స్థల విస్తీర్ణంతో "ఈశ్వర్ ఎన్‌క్లేవ్-2" మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.302. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.21, పడమర : ప్లాట్ నెం.3, ఉత్తరం : ప్లాట్ నెం.23. మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.302 నకు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003150002828, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam

రిజర్వు ధర : రూ.42,10,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,21,000/-

| | |
|---|---|
| ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ | https://www.bankeauctions.com |
| ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం | 05.06.2026 ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన |
| టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేదీ | 15.06.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే) |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 16.06.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు |

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రత్యేకించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.

2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9392222077/9490738398.

*వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు అధికారిక వెబ్‌సైట్‌లో అనుబంధం -2 గా పేర్కొనబడ్డాయి - https://online.lichousing.com/eauction/

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 28.05.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి

## ఘన నివాళులు అర్పించిన ప్రగడ నాగేశ్వరరావు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

పట్టణంలోని స్థానిక గుర్రప్ప కళ్యాణమం డపంలో నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం రెండో రోజు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 జయంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహా నాయకుడని, కృషి ఉంటే మనుషులు రుషులవుతారని మహాపురుషులవుతారనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్, తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వవిఖ్యాత మహా మనిషి నందమూరి తారక రామారావు అని అన్నారు. రెండవ రోజు హైబ్రిడ్ మహానాడుకు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, గొంతిన వెంకట హరీష్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, సేనాపతి రాజా మహేష్, సేనాపతి తులసీరామ్, శివ, కొటారు సూర్యప్రకాష్, ముప్పిన కృపారావు, గుర్రాల రాము, అశోక్, భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# మహా నాయకుడు ఎన్టీఆర్ : ధూళి రంగనాయకులు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

నియోజకవర్గం రాంబిల్లి మండలం క్లస్టర్ 4 నారాయ ణపురం కళ్యాణ మండపం వద్ద మహానాడు రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి, నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి పురస్కరిం చుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కరెడ్ల ఈశ్వరరావు, కో క్లస్టర్ చిన్న, అందుకూరి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వేయి రాము, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ ఆశయ సాధనలో మహానాడు



**(అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త) :**

అచ్చుతాపురం మండలంలో మోసయ్యపేట తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మోసయ్యపేట గ్రామంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండో రోజు జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్-9 ఆధ్వర్యంలో డిజిటల్ స్క్రీన్ ద్వారా నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్, రాజాన నానాజీ, పతివాడ చిన్నయ్య నాయుడు, పుర్రె శ్రీను, లాలం నాగేశ్వరావు, రెడ్డి నగేష్, కూనిశెట్టి రమణ తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు మహానాడు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మునగపాకలో ఎన్టీఆర్ జయంతి



**అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాకలో యుగ పురుషులు, నటసార్వభౌముడు, భారతరత్న స్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు, ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిరునా మాగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలే నేటికీ తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకాలు. పేద ప్రజల సంక్షే మం, సమాజ అభ్యున్నతి, స్వాభిమాన పరిరక్షణ కోసం ఎన్టీఆర్ చేపట్టిన సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి" అని పేర్కొన్నారు. మహానాడు వేళ పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లో సేవాభావంతో ముందుకు రావాలని, ప్రజల సమస్యల పరిష్కారమే నిజమైన రాజకీయమన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. మహానాడు స్ఫూర్తితో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# పినరయి విజయన్‌పై ఈడీ దాడులు ఖండనీయం

## సీపీఎం నేతల ఆగ్రహం




**( అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ నివాసాలపై ఈడీ దాడులు నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని సీపీఎం నాయకులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ... దేశానికి ఆదర్శంగా నిలిచిన కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకే మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇంటితో పాటు కుటుంబ సభ్యుల ఇళ్లపై ఈడీ దాడులు నిర్వహించడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపి రాజకీయ ప్రతీకార చర్యలకు దిగుతున్నాయని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బలంగా నిలిచిన వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపర్చాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు చేపట్టారని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని, రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెంచుతాయని పేర్కొన్నారు. కుట్రపూరిత ధోరణిలో సాగుతున్న ఈడీ దాడులను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని, వెంటనే ఇటువంటి రాజకీయ వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజన్న సత్తిబాబు, ధర్మరెడ్డి చినబాబు, ఆర్.రాజశేఖర్, కె.సత్తిబాబు, రెడ్డి ఒనుములు నాయుడు, వి.కిషోర్, ఆర్.సత్యం, లాలం శీను, పి.అప్పలరాజు, ఎల్.రాముునాయుడు, డి.అప్పలనాయుడు , తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

## జిల్లా ఎస్పీ అమిత్ బద్దర్ ఆధ్వర్యంలో పాడేరులో అవగాహన బైక్ ర్యాలీ



**పాడేరు, మే 28, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బద్దర్ ఆధ్వ ర్యంలో పాడేరు ప్రధాన కేంద్రంలో హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కాలేజీ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బద్దర్ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ ప్రజలకు సందేశం ఇచ్చారు. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, యువత, ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావుకు ఘన నివాళులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త):**

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నక్కపల్లి క్లస్టర్ ఇంచార్జ్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మం డపంలో జరిగిన వర్చువల్ మహానాడు సందర్భంగా పాయకరా వుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని మందలాది మంది కార్యకర్తలు నడుమ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, పార్టీ సీనియర్ నాయ కులు దేవరపు కొండలరావు సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు పెంకుల రాజు నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కక్కిరాల సురేష్, నల్లల నరేష్, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ ), గోసల చిన్న తాతారావు,బద్రి ,బాల, మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, తోలేటి శ్రీను, జగదీష్ ,అడ్డూరి భూషణం, దేవరపు లోవరాజు, నున్న కాశి, అడ్డూరి పెద్ద , శెట్టి వాసు, పేర్ల శ్రీను, కొడ ఆదిరాజు, కోదండతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అరకలోయలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**అరకులోయ, మే 28, ప్రభాతవార్త :**



అరకులోయ మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వర్షం కురిసిం ది. ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్ర ఎండ వాతావరణం ఉన్నప్పటికీ, సాయంత్రం 7 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావర ణంలో మార్పులు చోటుచేసుకుని ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వాన కురిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఈదురు గాలులతో వర్షం కురవడం, ఇళ్ళులు, దుకాణాలు ముందు ఉన్న వస్తువులు గాల్లో కి ఎగిరిపోవడంతో అసలు ఏం జరుగుతుందో తెలియక గిరిజనులు భయాందోళన వ్యక్తం చేశారు. కాగా అరకులోయలో ఉదయం ఎండ, సాయంత్రం భారీ వర్షం కురవడంతో అరకు అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు సంభ్రమాశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న 200 మంది ఎన్‌సిసి క్యాడెట్లు



**అరకులోయ, మే 28, ప్రభాతవార్త :**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి అమిత్ భర్దర్ ఆదేశాల మేరకు గురువారం అరకులోయలో మహిళల భద్రత, సైబర్ నేరాలు , రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ పై అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ టి .మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది, 200 మంది ఎన్ సి సి క్యాడెట్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఇప్పటికే విస్తృత చర్యలు చేపట్టింది. ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్లు వినియోగం తప్పనిసరి అని అవగాహనపరిచి ర్యాలీలు కూడా నిర్వహించారు . దీనిలో భాగంగానే రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు , రోడ్డు భద్రత, మహిళల భద్రత పై అవగాహన పరుస్తూ 200 మంది ఎన్‌సిసీ క్యాడెట్లతో కలిసి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా పోలీసులు ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి మహిళలపై జరిగే వేధింపులు, బాలికల రక్షణ సోషల్ మీడియా మాసాలు, ఓటీపీ మోసాలు ఫేక్ లింకులు ఆన్లైన్ బుకింగ్ మాసాలు, సైబర్ నారాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి మాట్లాడుతూ యువత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సైబర్ మోసాలకు గురి కావద్దని, ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్, లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. అలాగే మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ యుగపురుషుడు

## జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు ఘన నివాళి




**పాడేరు,మే28, (ప్రభాతవార్త) :**

టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామా రావు(ఎన్టీఆర్)103 జయంతి సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు,జి. సి సి డైరెక్టర్ బొర్రానాగరాజు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కిండశీగిలో తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొర్రా నాగరాజు,పాడేరు మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి దంపతులు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. నాగరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు గిరిజన,హరిజన బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజల ప్రజల అభ్యున్నతి కోసమే పనిచేస్తుందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ టిడిపి బలోపేతం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి,పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని బొర్రా నాగరాజు అన్నారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు దంబేరి విశ్వనాథం,బుక్క జగదీష్,పీసా అధ్యక్షులు మొత్యా పాలవిల్లు,కార్యదర్శి సరమండ కృష్ణం రాజు,మండల బి సి సెల్ అధ్యక్షులు మోసాల జగ్గారావు,కాంట్రాక్టర్ కర్రి రమణ, సీకర్ పదాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**పాడేరు,మే28, ప్రభాతవార్త:**



గత కొద్ది రోజులుగా ఎల్‌నినో ప్రభావం, ఉష్ణోగ్రతల మార్పు వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో విద్యుత్ అధిక డిమాండ్ నమోదు అవుతుంది. అదేవిధంగా అకాలంగా వీచే గాలులు మరియు పిడుగులతో కూడిన వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయాలు తరచూ ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్‌కు ఏర్పాటు చేసినట్లు పర్యవేక్షక ఇంజనీర్ జి.ఎన్ ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి సరఫరా అంతరాయాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే క్రింది కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. సెంట్రలైజ్డ్ టోల్ ఫ్రీ నంబర్: 1912 సర్కిల్ స్థాయి కంట్రోల్ రూమ్ నంబర్లు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాడేరు డివిజన్ -9440812491 , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంపచోడవరం -7382585554 9490610027 (24 గంటలు అందుబాటులో ఉంటుంది).

# కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జేసీ శ్రీపూజ

**పాడేరు మే28, ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అల్లూరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్ మీటింగు ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పూలమాల వేసి నివాళులర్పించా రు. ఆమెతో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ ఇతర అధికారులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజా జీవితంలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపరిండెంటెంట్ లక్ష్మణరావు, కలెక్టరేట్లోని పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద గొల్లలపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ, పప్పల చలపతిరావు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

మునిసిపాలిటీ పరిధిలోని పెద్ద గొల్లలపాలెంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విగ్రహ దాత నమ్మి రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైభవంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ?తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు స్థానం శాశ్వతమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆదారి ఆది మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, దంట్ల వెంకటస్వామి, బోద్దపు శ్రీనివాసరావు, అశోక్ ,సురకాసుల రమణ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరామారావుకి ఘన నివాళి





**(నక్కపల్లి /ఎస్. రాయవరం, ప్రభాతవార్త):** స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎస్. రాయవరం మండలం పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. క్లస్టర్ల పరిధిలో జరుగుతున్న మహానాడు వేదికగా కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ నాయకులు వినోద్ రాజు, వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కర్రి ఎరకయ్య, కోన అప్పలరాజు, దండు గణపతి రాజు, ఐటిడిపి శ్రీను, వమ్మవరం బుజ్జి, పలువురు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# గూడుపమ్మ దర్శించుకున్న దెందుకూరు కుటుంబీకులు



**(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త) :** రేబాకలో ఉన్న గూడుపు తల్లిని ఇన్చార్జ్ ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దవర సింగ్ రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు సత్కరించారు.

# ఎలమంచిలి మహానాడులో యువ నేతల మెరుపు

## టీడీపీకి యువతే భవిష్యత్ అని చాటిన గొంతెన వెంకట హరీష్, లాలం భరత్





**( అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

ఎలమంచిలి నియోజకవర్గంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా యువ నాయకులు గొంతెన హరీష్, లాలం భరత్ పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుతూకార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "మా తల్లిదండ్రులు ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందించారు. అదే స్ఫూర్తితో మేము కూడా పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాం. కార్యకర్తల అండ, ప్రజల నమ్మకం ఉన్నంత వరకు మా ప్రాణం ఉన్నంతవరకూ తెలుగుదేశం పార్టీకే సేవ చేస్తాం" అని స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ తమ జన్మభూమి ఎలమంచిలి నియోజకవర్గమేనని, ఇక్కడి ప్రజల కష్టాలు, సమస్యలు, రాజకీయ పరిస్థితులు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. యువతకు అవకాశాలు కల్పిస్తూ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని కొనియాడారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామ రావు ఆశయాలే తమకు స్ఫూర్తి అని చెప్పారు. పార్టీ పెద్దలు, సీనియర్ నాయకుడు అప్పల చలపతిరావు ఆశీస్సులు, ప్రగడ నాగేశ్వరరావు అండతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తమపై చూపిస్తున్న ప్రేమ, ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. "కట్టె కాలే వరకు తెలుగుదేశం జెండాను వీడేది లేదు" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. మహానాడు వేదికగా యువతను ముందుకు తీసుకువస్తున్న టీడీపీ తీరు కార్యకర్తల్లో కొత్త నమ్మకాన్ని పెంచిందని, రానున్న రోజుల్లో యువశక్తితో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# 28వ రోజుకు చేరిన హాకీ వేసవి క్రీడా శిక్షణ

**( నక్కపల్లి రూరల్, ప్రభాత వార్త) :**



డిస్టిక్ స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో బి ఎస్ హాకీ క్లబ్, ఇన్ఫినిటీ హాకీ అకాడమీ ఆర్గనైజింగ్ లో వేసవి హాకీ ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం తో 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిహెచ్ రాజు మెమోరియల్ హాకీ బాలికల టోర్నమెంట్ నిర్వహించారు. ఈ రౌండ్ రాబిన్ లీగ్ టోర్నమెంట్ మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ లో వెస్ట్ బెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాల నుండి ఐదు జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్లుకు టోర్నమెంట్ అనంతరం బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి లో జరుగుతున్న వేసవి ప్రత్యేక హాకీ శిక్షణ క్రీడా ప్రాంగణంలో వెస్ట్ బెంగాల్ నుండి హాకీ క్రీడాకారులు నక్కపల్లి కి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక ఆకర్షణగా మూడేళ్ల చిన్నారి నిలిచిన గీత శ్రీ తండ్రి బప్ప సహా (వెస్ట్ బెంగాల్ సహస్నా హాకీ అకాడమీ కోచ్ )బాటలోనే నడుస్తూ హాకీ స్టిక్ చేతపట్టి నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో శిక్షణ కనిపించడం విశేషం.!

# టిడిపి సీనియర్ కార్యకర్తలకు మహానాడు వేదికగా సత్కారం

**(నక్కపల్లి ,ప్రభాతవార్త) :**



అత్యంత వైభవంగా జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునందుకుని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పార్టీ నియో జకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెం కటేష్ ఆధ్వర్యంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు పర్యవేక్షణలో క్లస్టర్ ఇంచార్జ్ గోశల శ్రీకాంత్ అధ్యక్షతన రెండోరోజు మహానాడు వేదికలో రాజయ్యపేటతో పాటు పలు గ్రామాలకు చెందిన సీనియర్ పార్టీ కార్యకర్తలను ఆయా గ్రామాల నాయకులు ఘనంగా సత్కరించారు. మండలంలోని వేంపాడు క్లస్టర్ పరిధిలోని భారతి కన్వెన్షన్ వేదికగా రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసుపల్లి దేముడు ని ఆ గ్రామ మత్స్యకారులతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు నాయకత్వంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు , ఐ-టీడీపీ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, చోడిపల్లి కోదండరావు, అప్పలరాజు, పిక్కి కాశి, పెంటయ్య,అప్పన్న, నానీలు,సత్యం, తాతీలు, ముత్యాలు, గింజలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం

**( నక్కపల్లి ,ప్రభాతవార్త ):**



రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలతో విస్తృతస్థాయి సమావేశం స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం జరగనున్నదని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, తదితరులు ప్రత్యేక సమావేశం లో నిర్ణయించారు. సమావేశాన్ని కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మధువర్మ, రమేష్,శ్రీను, తదితరులు ఉన్నారు.

# పేట నియోజకవర్గంలో ఘనంగా ముగిసిన మహానాడు





**(నక్కపల్లి/అడ్డు రోడ్డు/పాయకరావుపేట)మే 28:**

పాయకరావుపేట నియోజకవర్గంలో మహానాడు-2026 రెండోరోజు వేడుకలు తెలుగుజాతి ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్ల పరిధిలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యక్రమాలు చేపట్టాయి. గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నక్కపల్లి పట్నంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తోపాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు కోటవురట్ల మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి క్లస్టర్‌లో కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ జెండాలను ఎగురవేసి మహానాడు సందేశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు,పెట్ల లింగం నాయుడు, ఏళ్ల వరహాలు, లతోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, మునిషా బేగం, గోసల శ్రీకాంత్, కొప్పిశెట్టి బుజ్జి ,వైబోయిన వెంకటరమణ ,దేవర సత్యనారాయణ ,కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, సిహెచ్ఆర్ఎస్ రాజు ( పెంకుల రాజు) తో పాటు పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగానే కాకుండా పరిపాలకుడిగానూ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పాలనకు నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం, మహిళా విశ్వవిద్యాలయం స్థాపన వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. "కూడు, గూడు, నీడ" అనే నినాదంతో పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని నాయకులు పేర్కొన్నారు. మహానాడు వేడుకల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు కమ్మెల్ల శివరామకృష్ణరాజు సత్యనారాయణ కొలుకులూరి సురేష్ వర్మ మధు కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), పల్లా రాంబాబు, నానేపల్లి రాఘవులు, అడ్డూరి లోవరాజు,కొప్పిశెట్టి వీరబాబు, మీసాల బాబులు, బద్రి, గోసల చిన్న తాతా రావు, పేర్ల శ్రీను, కొడ ఆదిరాజు, సిరిపిల్లి అప్పల రాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, దత్తుడు అప్పల రాజు, కర్రీ ఆంజనేయులు, గింజల శ్రీనివాసరావు, తిరుమల రాజు రమాదేవి, పొడగట్ల వెంకటరమణ, మునిషా బేగం, పళ్ళ నాగరాజు, చేనేత నాయకుడు సత్యనారా యణ, బాల, తదితరులు ఉన్నారు.



29skl13:29skl13.qxd 28-05-2026 21:19 Page 1



## విద్యార్థులు లక్ష్యాన్ని చేరేందుకు దగ్గర మార్గం ఉండదు

### ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహ్



**టెక్కలి, మే 28 ప్రభాతవార్త :**

యువతరం, విద్యార్థులు తమ గమ్యాన్ని చేరుకొని లక్ష్యాన్ని సాధించేందుకు దగ్గర మార్గాలు ఉండవని, కృషి, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగడం ఒక్కటే మార్గమని ఎన్‌సిసి 14వ ఆంధ్ర బెటాలియన్ శ్రీకాకుళం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహ్ అన్నారు. నౌపడ ఆరఎస్ దరి ప్రణవి డిగ్రీ కళాశాల ఆవరణంలో అత్యాధునిక వసతులతో నిర్మించిన ఎన్.సి.సి సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్.సి.సి కేడేట్లును ఉద్దేశించి ప్రసంగించారు. దేశభక్తి, క్రమశిక్షణ అలవడేందుకు యువతరం ఎన్.సి.సిలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రణవి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఎన్.సి.సి సబ్ యూనిట్ కార్యాలయాన్ని అత్యాఆధునికంగా నిర్మించారని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాలలో ఉన్న ఈ సదుపాయాన్ని డిగ్రీ చదివే పరిసర ప్రాంతాల విద్యార్థులు వినియోగించుకోవాలని శశాంక్ కుష్వాహ్ కోరారు. ఎన్.సి.సి 14 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రదీప్ కే.మీనన్, సుబేదార్ మేజర్ బల్వంత్ సింగ్, పేడాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామారావు, సిటిఓ కే.రుక్మంగధరరావు, ఈ.ఎస్.ఎమ్. బి.మల్లేశ్వరరావు, పి.బి.దేవి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వి.భోగస్వామి, అధ్యాపకులు నర్తు కృష్ణారావు, హేమారావు, జి.కుమారి, ఎస్.రాజా, ఎం.అప్పన్న, హెచ్.స్రవంతి, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఖ్యాతిని నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్



**కంచిలి, మే 28 ప్రభాతవార్త :**

ప్రపంచ దేశాల్లో తెలుగుజాతి ఖ్యాతిని నిలబెట్టిన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కంచిలి మఠం కంచిలిలో ఆయన విగ్రహానికి రెండు వర్గాలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించగా కొంత సమయం తర్వాత మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు వర్గం కూడా పూలమాలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలను వేరువేరుగా చేసుకోవడంతో దేశం పార్టీలో గ్రూపులు గోల ఉందని అందరు చర్చించుకున్నారు.

## రెండో రోజూ... అదే జోరు

### వీరఘట్టంలో ఘనంగా మహానాడు వేడుకలు



**వీరఘట్టం, మే 28 ప్రభాతవార్త :**

మహానాడు కార్యక్రమం కార్యకర్తలలో మంచి జోష్‌నే నింపింది. వీరఘట్టంలో రెండో రోజు కూడా అదే జోరుగా ముగింపు కొనసాగింది. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టిడిపి పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి నేతృత్వంలో వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సాసుబిల్లి వెంకటరమణ (బుజ్జి) అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలోని స్వామి థియేటర్‌లో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. దృశ్య శ్రవణం ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో టిడిపి పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేసిన సందేశంతో పాటు, ఇతర నాయకులు చేసిన ప్రసంగాలని వందలాదిమంది పాల్గొన్న టీడీపీ కుటుంబ సభ్యులు ఎంతో ఆసక్తిగా విని తిలకించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103వ జయంతి కావడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్లస్టర్ ఇన్‌చార్జీలు ఖండాపు వెంకటరమణ, గేదెల రమేష్ నాయుడు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బుజ్జి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను వారు గుర్తు చేసుకుంటూ ఆయనను కొనియాడారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారు అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు గుడివాడ మహేష్ ,గేదెల గజేంద్ర నాయుడు, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు పప్పల మహేష్, తమరాపు అప్పలనాయుడు, సాధు నారాయణరావు, పోరెడ్డి వెంకట నాయుడు గర్భాన శ్రీనివాసరావు, ముఖలింగం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న బెహరా



**కంచిలి, మే 28 ప్రభాతవార్త :**

టీడీపీపై అభిమానంతో పార్టీలో చేరినట్లు నెయ్యల బెహరా తెలిపారు. గురువారం కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు సమక్షంలో పార్టీ కండువా కప్పి బెహరాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్షించాయని, ఇటువంటి ప్రభుత్వం ఎల్లకాలం ఉండాలని కోరారు.

## మనందరి ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్





**కోటబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :**

మన అందరి ఆదర్శ ప్రాయుడు సర్గీయ నంద మూరి తారక రామారావు అని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం ఎన్టీఆర్ జయంతి పుష్కరించు కొని స్థానిక ఎన్టీఆర్ పార్కులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మొట్టమొదటి సారిగా కూడు, గూడు, గుడ్డ కల్పించిన ఏకైక నాయకులు ఎన్టీఆర్ అన్నారు. ఆయన హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. కిలో బియ్యం రూ.2లకే అందించారన్నారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ భవనంలో రెండువరోజు మహనాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యకర్తల జోష్ రెట్టింపు అయ్యింది. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తలు చప్పట్లు, కేరింతలతో ప్రాంగణమంతా మారుమ్రోగింది. మరీ ముఖ్యంగా వందలాది మంది మహిళా కార్యకర్తలు పాల్గొనడమే కాక ఆద్యంతం తిలకించటం గొప్ప విషయం. అలాగే తిలారులో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొని అధినాయకుల ప్రసంగాలు చివరి వరకు వీక్షించారు. సుమారు 13 పంచాయతీల నుంచి వందలాది మంది మహానాడుకు తరలివచ్చారు. కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వెలమల కామేశ్వరరావు, నాళ్ళ ఆదినారాయణ (చిన్ని) మాజీ సర్పంచ్ శిమ్మ సింహాచలంలు ప్రసంగించి స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన అభివృద్ధి, సంక్షేమం గూర్చి కార్యకర్తలకు వివరించారు . ప్రాంగణం అంతా పసుపు మయమైంది. మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లుర్ల సంఘం అద్యక్షుడు బోయిన రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, గోవిందపురం డీసి కర్రీ అప్పారావు, కొత్తమ్మతల్లి పాలకమండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, నంబాళ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ సర్పంచ్ కింజరాపు సురేష్, న్యాయవాధి కింజరాపు అచ్చెన్నాయుడు. పూజారి శైలజ, చల్ల సింహాచలం, శిమ్మ సింహాచలం, పాగోటి ముత్యరాజు, మెండ పాపారావు, జి.నర్సింగరావు, నౌపడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మహా సంబరం సక్సెస్..అచ్చెన్న హ్యాపీ

### రెండ్రోజుల మహానాడు సంగ్రామం విజయవంతం



**కోటబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :**

రెండ్రోజుల మహానాడు సంగ్రామం విజయవంతం అయ్యింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన మహానాడును లైవ్ టెలికాస్ట్ ద్వారా హైబ్రీడ్ పద్ధతిలో పది క్లస్టర్లు ఏర్పాటు చేసి శ్రేణులతో ముఖ్య నాయకులు అనుసంధానమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు. శ్రేణులకు తన తరపున అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం దిశానిర్దేశం చేశారు. ఆ రోజు రాక్షస పాలన కారణంగా..ఎన్నో అవస్థలు పడ్డామని వాటిని దాటుకుని ఇవాళ పాలన సాగుతోందని అన్నారు. టెక్కలి కోటబొమ్మాళి నందిగాం సంతబొమ్మాళిలో ఏర్పాటు చేసిన 10, క్లస్టర్లకు అనూహ్య స్థాయిలో కార్యకర్తలు చేరుకుని డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో మృతి

**పలాస, మే 28 ప్రభాతవార్త :**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ జయరామచంద్రపురం గ్రామానికి చెందిన 32 ఏళ్ల పూడి చిన్నబాబు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడైన శేఖర్ అనే వ్యక్తితో పలాస మున్సిపాలిటీలోని తాళభద్రలో జరిగే సంబరాల భోజనాలకు హాజరై, అక్కడ శేఖర్‌తో మందు తాగుతూ ఘర్షణ పడగా, సదరు శేఖర్ చిన్నబాబును కొట్టడంతో తీవ్రమనస్థాపం చెంది చచ్చిపోతానని అన్నట్టు, అనంతరం ఇంటికి వెళ్లకుండా జయరామచంద్రపురం శివారులో టేకు చెట్టుకు తాడుతో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తాగిన ముందు సీసా పరిసర ప్రాంతంలో ఉంది. చినబాబుకు పెళ్లి కాలేదు. రాత్రి 11.30 గంటలకు వారి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్టీఆర్ ఆశయాల సాధన టీడీపీ ధ్యేయం

### మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన పట్టణ ప్రజలు



**ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త :**

టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే పార్టీ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. గురువారం మహానాడు రెండో రోజు సందర్భంగా శ్రీ కామేశ్వరి కళ్యాణ మండపంలో నేతల ప్రసంగాన్ని వీక్షించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌లో మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై మహానాడులో నాయకత్వం ఇచ్చిన విషయాన్ని దేశం కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చిందని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళ సాధికారతకు, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యానికి టిడిపి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, కూన బానోజీరావు, కూన ఆంజనేయులు, పప్పల కృష్ణారావు, బి.రామ్మోహన్‌రావు, బుడుమూరు సీతారాం, తాండ్ర హరి, హనుమంతు బాలకృష్ణ, అన్నెపు భాస్కరరావు, విశాఖపట్నంకు చెందిన బిల్డర్ రోనంకి నారాయణరావు, ఎండ అప్పలనాయుడు, ఎండ భీష్మ, జీడి ప్రసాద్, గురుగుబెల్లి నాగేశ్వరరావు, ఇంజరాపు విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహనీయుడు : తవిటయ్య



**ఇచ్ఛాపురం, మే 28 ప్రభాతవార్త :**

తెలుగుదేకశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మహనీయుడు అని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పత్రి తవిటయ్య అన్నారు. బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. మహానాడును ఇచ్చాపురం మండలం మున్సిపాల్టీ పరిధిలో గల మూడు క్లస్టర్‌ల పరిధిలో నిర్వహించారు. మహానాడు గురువారం ఘనంగా ముగిసింది. పట్టణ పరిధిలో గల కృష్ణతేజ ఫంక్షన్ హాల్‌లో, మండల క్లస్టర్ పరిధిలో గల తేలుకుంచి, ఈదుపురం గ్రామాల్లో మండల అధ్యక్షులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో రెండోరోజు జరిగిన మహానాడు పండుగ వాతావరణంలో ముగిసింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరావతిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలోనే ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రరాష్ట్ర ప్రజలకు న్యాయం చేసేందుకు తమ అదినేత సీఎం చంద్రబాబునాయుడు అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారత కేవలం టీడీపీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ వక్తల ప్రసంగాలను డిజిటల్ తెరపై అంతా వీక్షించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి ఎన్ కోటి, సాలిన డిల్లీ, కాళ్ల దర్మారావు. ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్, కె జయదేవ్, నందికి జాని, కె.ధర్మరాజు, జన్నెల సంతు, ఊనా సంతు, గిన్ని చిన్న, శేఖర్, సంతోష్, ధర్మరాజు దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు అరికట్టి, నీతివంతమైన పాలన అందించాలి

### ఏఐసిసి ఓబిసి జాతీయ కో ఆర్డినేటర్ డా.దువ్వాడ



**పలాస, మే 28 ప్రభాతవార్త :**

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో భూ కబ్జాలు అరికట్టి నీతివంతమైన పాలన అందించాలని ఏఐసీసీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డా. దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ వేరువేరుగా పంచాయితీలుగా ఉన్న కాలంలో మొదట నగర పంచాయతీగా, ఆ తరువాత మున్సిపాలిటీగా అవతరించి ఇప్పటి వరకు నాలుగు సార్లు మున్సిపల్ ఎన్నికలు జరిగాయని ఈ ప్రాంతంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 2000 సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ రంగంలో భూముల విలువ అమాంతంగా పెరగడంతో భూ ఆక్రమణలు..భూ కబ్జాలు మొదలయ్యాయని,ఏ ప్రభుత్వం వచ్చినా ఈ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉందన్నారు. ఇది అన్ని ప్రభుత్వాల్లో, అన్ని పార్టీల్లో ఉన్న విషయమని అందరికీ తెలిసిన వారిపై చర్యలు శూన్యమని అన్నారు.గతంలో అనేక సంవత్సరాలుగా, అనేకసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, ఇలాగే కబ్జాల పరంపర కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అంగుళం భూమి కూడా మిగలదని, పర్యావరణానికి పెను సవాల్ ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో36 వార్డుల్లోనూ మంచి అభ్యర్థులను నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని,నేర చరిత్ర, భూ కబ్జాల చరిత్ర ఉన్న వారిని పక్కన పెట్టాలని రాజకీయ పార్టీలకు సూచించారు.

## పండగ వాతావరణంలో క్లస్టర్ మహానాడు

### నారాయణపురం ఆయుకట్టు చైర్మన్ సనపల



**ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త:**

మహానాడు అంటే తెలుగు తమ్ముళ్ల పండగ కార్యక్రమం అని, ఈ రెండవ రోజు మండలంలోని పసుపు సమయంలో ఈ మహానాడు వేడుకలను నిర్వహించుకోవడం మన అందరి అదృష్టమని నారాయణపురం ఆనగట్టు చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు అన్నారు. గురువారం మహానాడు రెండో రోజు కొర్లకోట శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సనపల ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగానే గాక అన్ని రంగాల్లోనూ తెలుగుదేశం పార్టీ మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై మహిళా శక్తి మహానాడు విజయవంతమైనట్లేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షాన నిలబడుతుందని అన్నారు. టిడిపి పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గడపగడపకు తీసుకెళ్లవలసిన బాధ్యత ఇది కార్యకర్త పైన ఉందన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ పరిధిలో ఎసఎస్ ఎన్ కళ్యాణ మండపంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ అధ్యక్షతన మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, కనితి విజయలక్ష్మి భాయి, నాగళ్ళ మురళీధర్, రెడ్డి రాంబాబు, కింజరాపు సుప్రియ, సిహెచ్ భారతి, జి.మురళీకృష్ణ, వండాన ఉదయ్ కుమార్, గోండు రమణమూర్తి, గోండు రవి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, గౌరీపతి, గొర్ల సూర్యం, జి.లక్ష్మణరావు, శెట్టి పద్మావతి, నర్సింగరావు, చేపన సత్యరాజు, కోరుకొండ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ ఘనంగా మహానాడు



**మెళియాపుట్టి, మే 28 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది జరిపే పసుపు పండగ మహానాడు కార్యక్రమం టీడీపీ జాతీయ అధ్యక్షుడు , సీఎం చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ,పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాన్ని రెండవ రోజున క్లస్టర్ నెంబర్ 3 పడాల శ్రీను మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపిస్తూ ప్రతి గ్రామపంచాయతీ నుండి అత్యధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అలాగే కార్యక్రమానికి హాజరై తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కుటుంబ సభ్యులకు భోజన వసతి ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు.

## ఘనంగా 2వ రోజు మహానాడు 2026



**సంతకవిటి, మే 28 ప్రభాతవార్త :**

సంతకవిటి మండలం సురవరం క్లస్టర్-10 మరియు తాలాడ క్లస్టర్-9 పరిధిలో నిర్వహించిన సంతకవిటి మండల వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు, ఎమ్మెల్యే సోదరుడు కోండ్రు జగదీష్ సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహానాడు వేడుకల సందర్భంగా కొల్ల అప్పలనాయుడు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులతో ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గట్టి రఘు బాబు, మొయ్య నారాయణప్పడు, యువ నాయకులు కొల్ల యశస్సు, మండల యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, తమ్మినేని సింహాచలం, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి పిలుపు



**పలాస, మే 28 ప్రభాతవార్త :**

పలాస నియోజకవర్గం పరిధిలోని అన్ని క్లస్టర్‌లలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమా లను నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల అప్పల నాయుడు, పలాస నియోజకవర్గ సమన్వయ కర్త వెంకన్న చౌదరితో కలిసి నియోజకవర్గంలో ప్రతీ క్లస్టర్‌ను సందర్శించి ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. మహానాడు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న తీరును అభినందించిన పరిశీలకులు, గ్రామ స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరసాడ, ఎంఎస్ పురం క్లస్టర్ మహానాడులో ఎమ్మెల్యే కోండ్రు

**వంగర, మే 28 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు, రెండవ రోజు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో వంగర మండలంలో 2 క్లస్టర్ లలో మహానాడు సందడి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, కట్ చేసి అభిమానులకు స్వీట్లు తినిపించారు. ముందుగా అరసాడ , ఎమ్మెస్సార్ పురం, క్లస్టర్ 1,2 లో గల హైబ్రిడ్ మహానాడు వేడుకలో ఎమ్మెల్యే మాజీ మంత్రి, కోండ్రు. మురళీమోహన్ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు,మహిళలకు, మహానాడు వేడుకలు సందర్భంగా వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసి వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోండ్రు జగదీష్, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు ఉపాధ్యక్షులు బెజ్జిపురం త్రినాథ, బొత్స వాసుదేవరావు నాయుడు, పైల వెంకటరమణ, ఎలకల దుర్గ బాబు, బెజ్జిపురం శ్రీనివాసరావు, బి.రవి, ఎం.గణపతి, గంగులు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,గురవాణ నారాయణ రావు, కిమిడి అశోక్ దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను,లచ్చుభుక్త కృష్ణమూర్తి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల్లో క్రీడా నైపుణ్యం పెరగాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



**పలాస, మే 28 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా శ్రీకాకుళం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలాస వేదికగా నిర్వహిస్తున్న స్కేటింగ్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు క్రీడా కిట్లు మరియు ప్రోటీన్‌తో కూడిన బెల్లం చక్కీలు పంపిణీ చేశారు. స్థానిక పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు చేతుల మీదుగా స్కేటింగ్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారుల్లో క్రీడలు ఒక భాగంగా మారాలని, క్రీడల ద్వారా లభిస్తున్న అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రోలర్ స్పోర్ట్స్ కార్యదర్శి బి.చంద్రావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, కడపలోని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం స్కేటింగ్ క్రీడాకారులకు క్రీడా కిట్‌లను అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ గోపాలకృష్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు పలువురు పాల్గొన్నారు.

## దేశం నేతల పండగ మహానాడు



**కంచిలి, మే 28 ప్రభాతవార్త :**

టీడీపీ నాయకుల పండుగ మహానాడు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. గురువారం మహానాడు రెండోరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వందల మంది పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కోట్లాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకుల పండుగ కార్యక్రమం మహానాడు అని కొనియాడారు. క్లస్టర్ 7 కర్తలి గ్రామంలో కూడా మహానాడు కార్యక్రమం ఐటీడీపీ అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నేతలకు ఘనంగా సన్మానించారు. బంగారు కురయ్యతో పాటు మండలంలో గల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**రాజాం, మే 28, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు రెండవ రోజు హైబ్రిడ్ 'మహానాడు' వేడుకలు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో పది క్లస్టర్‌లలో సందడి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, భారీ కేక్ ను కోసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. కూటమి నాయ కులు కోండ్రు జగదీష్, బొత్స వాసుదేవరావు నాయుడు, నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు, సుమల వెంకట మన్మథరావు, పిన్నింటి మోహనరావు, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను, లచ్చుభుక్త కృష్ణమూర్తి, ధనలక్ష్మీ, చల్లా భుజంగరావు,దుర్గబాబు, ఉరిటి సురేంద్ర , పిల్లా సత్యం నాయుడు , శాసపు రమేష్ కుమార్,ముగడ శ్రీను,కొండవీటి కోటి ,మరిపి జగన్, పెంకి సత్యం నాయుడు, శ్రీను, కిరణ్ రమణ, పొట్నూరు లక్ష్మణ, సోమశేఖర్, బలిమి ఉమా, బి.వెంకట రమణ, నాగార్జున, శ్రీను, తవుడు, శాసపు రాజేష్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన మహానాడు



**సంతబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం నౌపడ, బోరుభద్ర క్లస్టర్‌లలో ఆయా క్లస్టర్‌లు ఇన్‌చార్జీలు ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు హైబ్రిడ్ మహానాడు సభలు ఘనంగా నిర్వహించారు . ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి క్యాడర్ మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ నుంచి ప్రజలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనే విధంగా ముందు నుంచి తగిన సూచనలు చేశారు. రాజధాని నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, ప్రముఖ రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రసంగాలు వీక్షించారు. రెండు చోట్ల జరిగిన మహనానాడు కార్యక్రమంకు ఉత్సాహంతో భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త:**

పేదల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు నిలుస్తారని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. అమరావతి తెలుగువారి ఆత్మగౌరవానికి ఆదర్శంగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట,మే28,ప్రభాతవార్త:**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు ఎస్.కోటలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించా రు. ముందుగా దేవి జంక్షన్ లోని ఆటో స్టాండ్ వద్ద ఉన్న అన్నగారి విగ్రహానికి ఎమ్మెల్యే కోళ్ల పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పరిపాలన సాగించారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ పేదల గుండెల్లో నిలిచిపోయాయన్నారు.ఎన్టీఆర్ వేసిన అడుగుజాడల్లోనే నడుస్తూ సీఎం చంద్రబాబు పరిపాలన అందిస్తున్నారని తెలిపారు.ఇక నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి,సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుప్రజల గుండెచప్పుడు ఎన్.టి.ఆర్ : టౌన్ ప్రెసిడెంట్

**సాలూరు, మే28 ప్రభాతవార్త :**



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ నిరంతరం ప్రజల శ్రేయస్సుకై పరితపించిన మహ నాయకుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి)స్పష్టం చేసారు.ఈ మేరకు గురువారం స్వర్గీయ ఎన్.టి.ఆర్.103 వ జయంతి సందర్భంగా టీడీపీ శ్రేణులతో కలిసి చిట్టీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతు తెలుగు చలనచిత్ర పరిశ్రమలు దిగ్గజనటుడిగా, తెలుగుదేశం పార్టీవ్యవస్థాపకుడిగా,మాజీ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని క్లారిటీ ఇచ్చారు. టీడీపీ నాయకులు వైకుంఠం. హర్షవర్ధన్, అక్యానఅప్పారావు, డబ్బికృష్ణ, నైన శ్రీను, నీలం సన్నీ పాల్గొన్నారు.

## వేపాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**వేపాడ, మే 28 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం మండల కేంద్ర మైన వేపాడ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నగారికి ఘన నివాళులర్పించారు.మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గొంప వెంకటరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.రాజకీయాల్లో విలువలు, ప్రజాసేవలో నిబద్ధత, నాయకత్వంలో ధైర్యసాహసాలు ఎన్టీఆర్‌ను చిరస్మరణీయ నాయకుడిగా నిలబెట్టాయని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి గుమ్మడి భారతి,మండల పార్టీ ఉప అధ్యక్షులు పోతల వెంకటరమణ,బానాది ఎంపిటిసి గొంప తులసి, జి జగన్నాథం నాయుడు, నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెక్క ఈశ్వరరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు గుంటుపల్లి దేముడునాయుడు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి కార్యకర్తలు,యువనేతలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విజయనగరం, మే 28: ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్.టిఆర్ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయన చిత్రమతానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఆర్. ఓ సత్తిబాబు, సెట్విజ్ సి.ఈ. ఓ విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ ఏ. ఓ దేవ్ ప్రసాద్, మహిళలు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ (సర్)కు సిద్ధమైన బిఎల్ఓ కిట్లు

**విజయనగరం, మే 28, ప్రభాతవార్త:**



సర్ కార్యక్రమం లో భాగంగా బి.ఎల్. ఓ లకు అందజేసే కిట్లను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి గురువారం తన ఛాంబర్లో పరిశీలించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగంగా బి.ఎల్. ఓ లు ఇంటింటికీ సందర్శించదానికి అవసరమగు కి ట్లను అందజేస్తారు. ఆ కిట్లలో స్టేషనరీ సామాగ్రితో పాటు గొడుగు, వాటర్ బాటిల్ కూడా ఒక బాగ్ లో పెట్టి అందజేయనున్నారు. జిల్లాలోని 1847 మంది బి.ఎల్. ఓ లకు శుక్రవారం నుండి పంపిణీ చేయాలని కలెక్టర్ డి.ఆర్. ఓ కు సూచించారు.

## తెలుగు ప్రజల అభ్యున్నతే టిడిపి ధ్యేయం



### ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

**భోగాపురం, మే 28, ప్రభాతవార్త :**

తెలుగుజాతి ప్రగతి, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏపీ మార్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పోలిపల్లి గ్రామంలో టిడిపి క్లస్టర్ 9 మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత బంగారు రాజు ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బంగారు రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఏడాదికి ఒక్కసారి అంగరంగ వైభవంగా ఆత్మీయ వాతావరణంలో మహానాడు ను జరుపుకోవడం మనకు ఆనవాయితీ గా వస్తున్నదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తలకు అండ, ఓ క్రమశిక్షణ, త్యాగం, బలం సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం అని అభివర్ణించారు.నియోజకవర్గంలో ఉన్న 10 క్లస్టర్ల నందు ఘనంగా రెండోవ రోజు మహానాడు వేడుకలను నిర్వహించడం జరిగిందని అని అన్నారు. మాజీ మంత్రి వర్యులు పతివాడ నారాయణస్వామి నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ ,క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి , కో ఇంచార్జి కోరాడ తాతారావు , పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చలువతోనే ప్రజలకు రాజకీయ చైతన్యం

### టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్

**నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రజలకు రాజకీయ చైతన్యం నేర్పింది నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువాడ రవిశంకర్ అన్నారు, సువాడ రవి శేఖర్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక రామ తీర్థం జంక్షన్లోని ఎన్టిఆర్ నిలువెత్తు విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మినీ మహానాడు కార్యక్రమాలు జరుగుతున్న నెల్లిమర్ల, రామతీర్థం, కొండవెలగాడ ప్రాంతాల్లో పర్యటించి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమంలో రవిశేఖర్ మాట్లాడారు. రాజకీయరంగంలో ఎన్టీఆర్ కొత్త వరవడి సృష్టించారన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ తో పాటు పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, గేదెల గాయత్రి, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), అవనాపు సత్యనారాయణ, తాడ్డి సత్యనారాయణ, దంతులూరి అజయ్‌బాబు, బొంతు వెంకటరమణ, ఆల్తి శ్రీనివాస రావు, కోటపాటి తిరుపతిరావు, మొయిద సత్యనారాయణ (శ్రీను ), పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, రెడ్డి వేణు, వానపల్లి వీరభద్ర రావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, నల్లి శేఖర్, జమ్ము వెంకటరమణ,నల్లి వెంకటరమణ, లెంక హైమావతి, కాళ్ల సత్యవతి, చందక గౌరీ, కింతాడ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు రెండో రోజు వేడుకలు

**కొత్తవలస, మే 28 (ప్రభాతవార్త ):**



కొత్తవలసలో మహానాడు రెండో రోజు వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని నియోజక వర్గంలోని మొత్తం 10 క్లస్టర్లలో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాయి. ఇందులో భాగంగా కొత్తవలస మండలం తుమ్మికాపల్లి వద్ద ఉన్న రాంసాయి ఫంక్షన్ హాల్‌లో, చింతలపాలెంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా విచ్చేశారు, సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యులు మాకెన సీతారామ్ పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, దాసరి కార్పొరేషన్ చైర్మన్ వెంకట రత్నాజీ , ఇతర ముఖ్య నాయకులు కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తెలుగు జాతి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

### రామభద్రపురంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**రామభద్రపురం, మే 28, ప్రభాత వార్త :**

తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మాజీరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణపా అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతల రామకృష్ణమాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ రావు క్లస్టర్ మాజీ ఇన్చార్జివసంతల సన్యాసినాయుడు. చింతల చిన్నమ్మ తల్లి కోట సిర్లం సర్పంచ్ తాడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు సిరిపురం కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## గతంలో కలివిడిగా .. ఇప్పుడు విడివిడిగా

### ఎస్.కోట టీడీపీలో అంతర్యుద్ధం.. ఇప్పటికే మూడు వర్గాలు

**శృంగవరపుకోట,మే28,ప్రభాతవార్త:**



ఎస్.కోట నియోజకవర్గ టీడీపీలో అంతర్యుద్ధం జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే.ఇప్పటికే మూడు వర్గాలతో టీడీపీ సతమతమవుతున్నట్లు సమాచారం.ఇక గురువారం జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో రెండు వర్గాలు మధ్య వర్గ పోరు మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది.గత ఏడాది క్రితం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే కోళ్ల,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి కలిసి కలివిడిగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంగతి అందరికీ తెలిసిందే.మరి రానురాను వీరిద్దరి మధ్య వర్గ పోరు ఏలా ఏర్పడిందో తెలియని పరిస్థితి.ఈవిధంగా ఈఏడాది జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఇద్దరి మధ్య వర్గ పోరు మరి ముదిరి పాకాన పడినట్లు తెలుస్తోంది.ఎవరికి వారే ఎమునా తీరన్నట్లు ఎస్.కోటలో ఎన్టీఆర్ విగ్రహానికి కోళ్ల,సుధారాణిలు విడివిడిగా వెళ్లి పూలమాలలు వేశారంటే వీరిద్దరి మధ్య వర్గ పోరు ఏస్థాయికి చేరుకుందోనని పార్టీ శ్రేణులుతో పాటు పలువురు పలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఈవిషయం నియోజకవర్గంలో చర్చాంశనీయంగా మారింది.ఎవరి నోట విన్నా ఇదే మాట వినవస్తున్నట్లు తెలుస్తోంది.మరి వీరిద్దరి మధ్య నెలకొన్న వర్గ పోరుకు ఎప్పుడు ముగింపు పలుకుందో లేదా మరింత తీవ్ర స్థాయికి చేరుకుంటుందో వేచి చూడాల్సిందే.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్



**కొమరాడ మే 28 ప్రభాతవార్త;**

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి , మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. గురువారం మాదలంగి గ్రామంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాకి ఆమె హాజరయ్యారు. ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూడు, గూడు,గుడ్డ అనే నినాదంతో పుట్టిన తెలుగుదేశం పార్టీ నేటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు పెట్టే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు వెంకటేష్, కొమరాడ మండల తెదేపా కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు, క్లస్టర్ కన్వీనర్ బలరాంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై నువ్వుంటే నీ తలపై హెల్మెట్ ఉండాలి : టౌన్ సీఐ

**సాలూరు మే 28, ప్రభాతవార్త :**

సాలూరు టౌన్ పరిధిలో ఉన్న పీఎన్ బొడ్డవలస దగ్గర గురువారం పట్టణ సీఐ అప్పలనాయుడు రోడ్డు భద్రత గురించి వాహనదారులకు ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చారు.అందులో భాగంగా బైకుపై వెళ్లేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఇంకా మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.అలాగే అతివేగంగా వాహనాలు నడిపితే ఏక్సిడెంట్స్ జరిగే ఆస్కారం ఉందని అందువలన రోడ్డుభద్రత తప్పనిసరిగా పాటించాలని నువ్వు బైక్ పై ఉంటే నీ తలపై హెల్మెట్ ఉండాలని అలాగే కార్లో ప్రయాణిస్తే సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని క్లారిటీ ఇచ్చారు.టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిరక్షణ పరిరక్షణకై గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలి

### సాలూరు రూరల్ సి.ఐ రామకృష్ణ



**పాచిపెంట, మే 28, ప్రభాత వార్త:**

గ్రామాల్లో శాంతిరక్షణ పరిరక్షణ కొరకై గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని సాలురూ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గ్రామస్తులకు హితవు పలికారు. పాచిపెంట పంచాయతీ గడివలసలో బుధవారం గ్రామస్తులతో సమావేశా ఏర్పాటు చేశారు. ఈ సమావేశము పాచిపెంట ఎస్సై ఎల్. అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ ప్రతి చిన్న విషయాలకు గొడవలు పడకుండా సామరస్యంగా గ్రామంలోనే పరిష్కరించవలసిన ఆవశ్యకత కల్పించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రజలు గ్రామంలో అందరితో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా మెలగాలని ప్రజలను, యువకుల గ్రామంలో శాంతి రక్షణ పరిరక్షణకై పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించాము, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. మాదక ద్రవ్యాలు సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని గ్రామస్తులు కోరారు. రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు పలు సూచన సలహాలు అందించారు.

## ఎల్ కోటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**లక్కవరపు కోట, మే 28 ప్రభాత వార్త :**



తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ కోట మండల కేంద్రం లోని హాస్టల్ జంక్షన్ వద్ద ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహానికి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వర తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాంప్రసాద్ ఇతర నాయకులు మీడియాతో మాట్లాడుతూ, “సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు” అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పరిపాలన సాగించారని కొనియాడారు. తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ పేదల గుండెల్లో నిలిచి ఉన్నాయని గుర్తుచేశారు. అన్నగారు వేసిన అడుగుజాడల్లో నడుస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎస్.కోట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాము ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. , మండల స్థాయి కన్వీనర్లు, భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని అన్నగారికి ఘన నివాళులు అర్పించారు.తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులు కొట్యాడ రాజేష్ మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ళ రామకృష్ణ రమణ సంగం శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

## మహిళలు భద్రత కోసం విప్లవాత్మక మార్పులు

### మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్



**పాచిపెంట, మే 28, ప్రభాతవార్త :**

మహిళల భద్రత కోసం నాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,మరియు పాంచాలి సర్పంచ్ గుడెపు యుగంధర్ అన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో గల పి.కోనవలస సమీపంలో గల పామాయిల్ తోటలో గురువారం మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి జై ఎన్టీఆర్ జై జై చంద్రన్న జై జై లోకేష్ బాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు.మహిళా అభ్యుదయానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల అధిక మంది మహిళలు యువకులు పార్టీ కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు . ఎల్ఈడి టీవీ లో వర్చువల్ ప్రసంగం వింటూనే మధ్య మధ్యలో కార్యకర్తలను ఉద్దేశించి అన్ని పంచాయితీల నుంచి నాయకులు మాట్లాడారు. మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అన్ని పంచాయతీలలో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథలో నడిపిస్తున్నారని. అన్నారు. గతంలో ఎమ్మెల్యే అని కలవాలంటే రోజులు తరబడి నిరీక్షించేవారు అని నేడు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని అనునిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయడం ప్రశంసనీయమని మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్ అన్నారు. పార్టీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వెన్నుముక లాంటి వారిని ఆ నమ్మకాన్ని స్థానిక ఎన్నికలలో చూపించాలని పిలుపునిచ్చారు. మహిళా అభ్యుదయానికి పెద్ద పీత వేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాము మండల టిడిపి యువత అధ్యక్షుడు దు చల్ల కనక మండల టిడిపి ఉపాధ్యక్షులు కే పోలినాయుడు మండల్ టిడిపి టిడిపి సీనియర్ నాయకులు కె సురేష్ ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగరావు ఎంపీటీసీ సభ్యులు పి ఉమా పాచిపెంట పిఎసిఎస్ అధ్యక్షులు లు ఎం ఎం రావు మోసూరు పిఎసిఎస్ అధ్యక్షులు సింహాచలం, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలు జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

**రామభద్రపురం, మే 28, ప్రభాత వార్త :**



కొట్టకి గ్రామంలో అవేర్నెస్ మీటింగ్ రామభద్రపురం ఎస్ఐ జ్ఞానప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించబడినది ఈయన మాట్లాడుతూ ప్రజలందరూ మహిళతో సహా ఉమెన్స్ సేఫ్టీ , సైబర్ క్రైమ్ ,రోడ్డు సేఫ్టీ,యాంటీ డ్రగ్స్ /గంజాయి, ప్రాపర్టీ ఆఫన్స్ వీటి గురించి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు ఇది గమనించి మీరు అందరు మీ కుటుంబాలను బాగుచేసుకోవాలి అని ఉదగటించారు సమావేశం లో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ : మాజీ డిసీఎం



**సాలూరు, మే28, ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ మెంటాడవీధి కోదండరామ కళ్యాణ మండపం వేదికగా బూత్ లెవెల్ ఏజెంట్లకు (బి.ఎల్.ఏ) లకు శిక్షణ ఉంటుదని వైయస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర తెలిపారు.శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని అందువలన నియోజకవర్గంలోని ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు,జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఇంకా వైయస్ఆర్సీపీ మండల మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు,సీనియర్ లీడర్స్ అలాగే బిఎల్ఏలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మహానాడు కార్యక్రమం

**మక్కువ, మే 28, ప్రభాతవార్త:**



మహానాడు కార్యక్రమం గురువారం మండలంలోని ఏ వెంకంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 21 పంచాయతీలకు సంబంధించి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పార్టీ అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన నాయకులు, కార్యకర్తలను పార్టీ గుర్తించి వారికి పార్టీ పదవులతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహిస్తుందని అన్నారు. మండలంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18 రకాల వంటకాలతో మహానాడులో విందు భోజనాలు

**దత్తిరాజేరు , మే 28, ప్రభాతవార్త :**



మండలంలోని కోమటిపల్లి కళ్యాణమండపంలో క్లస్టర్ 1 కన్వీనర్ పెద్దింటి మోహన్ ఆధ్వర్యంలో 18 రకాల వంటకాలతో రెండో రోజుమహానాడు కార్యక్రమంలో తెలుగుతమ్ములకు విందు భోజనాలు పెట్టారు మహానాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద పండుగలా జరిపారు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మూడు క్లస్టర్ కన్వీనర్లు మహానాడును దిగ్విజయంగా పూర్తి చేశారని వారికి అభినందనలు తెలిపారు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ అధ్యక్షులు మూడు క్లస్టర్ల కన్వీనర్లు కోఆర్డినేటర్లు యూనిట్ ఇన్చార్జిలు పూలమాలవేసి నివాళులర్పించారు.

## టిడిపికి ప్రజలే దేవుళ్లు : ప్రభుత్వ విప్ జగదీశ్వరి

**కురుపాం, మే28, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీకి ప్రజలే దేవుళ్ళు,కార్యకర్తలే వెన్ను ఎముకని వారి సంక్షేమానికి పార్టీ పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం నియోజకవర్గం లో రెండో రోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న మహానాడు క్లస్టర్ వారీగా జరుగుతున్న కార్యక్రమాలకు హాజరై పరిశీలించారు. కురుపాంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్లస్టర్ 1 లో జరుగుతున్న మహానాడు కు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరాన్ని కాపాడేందుకు అప్పట్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆమె పేర్కొన్నారు.పార్టీకి కార్యకర్త మూల స్తంభం అని ఆమెఅన్నారు. ప్రజలే దేవుళ్ళుగా ఎన్టీఆర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ దిశగా నడిపిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ న్నారని ఆమె అన్నారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్తలైన ఆకుల రమేష్ కర్రీ శ్రీనివాసరావు, చందర్రావు, రంగారావు, మాసయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రైకర్ రాష్ట్ర డైరెక్టర్ పువ్వుల లావణ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కొండయ్య , కురుపాం క్లస్టర్ ఇంచార్జ్ సుఖేష్ చంద్ర పండ, పిఎసిఎస్ అధ్యక్షుడు కిషోర్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి తదితర నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

